# 'బీఆర్‌ఎస్‌కే మా మద్దతు'

■ పలు సంఘాల ఏక్రగీవ తీర్మానం



సమావేశమైన నల్లవెల్లిలోని వివిధ సంఘాల సభ్యులు

ఇందల్వాయి, నవంబర్ 7 : మండలంలోని నల్లవెల్లిలో యాదవ సంఘం, ముదిరాజ్ సంఘం సభ్యులు, గన్నారం గ్రామంలోని మున్నూరుకాపు సంఘం సభ్యులు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతూ మంగళవారం తీర్మానం చేశారు. తీర్మాన పత్రాన్ని ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ రమేశ్ నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సాంబారి మోహన్ మాట్లాడుతూ... రూరల్‌లోని అన్ని గ్రామాలతోపాటు అన్ని కులాలకు ఎన్నో నిధులు అందజేసి, అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీదేనన్నారు. రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను మూడో సారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దాసు, ఉపాధ్యక్షుడు శెట్టి బీరీశ్, ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, సర్పంచ్ నోముల విజయలక్ష్మారెడ్డి, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

## లండన్ వేదికగా బీఆర్‌ఎస్‌లో చేరికలు



జాగృతి ప్రధానకార్యదర్శి నవీన్ ఆచారితో లండన్‌లో వ్యాపారవేత్త, బీజేవైఎం అధికార ప్రతినిధి రాహుల్‌రెడ్డి తదితరులు

జక్రాన్‌పల్లి, నవంబర్ 7 : లండన్‌లోని బావార్చి ఫంక్షన్‌హాల్‌లో జక్రాన్‌పల్లి మండలం కలిగోట్‌కు చెందిన వ్యాపారవేత్త బీజేవైఎం అధికార ప్రతినిధి రాహుల్‌రెడ్డితోపాటు తన మిత్రులు, బీజేపీ నాయకులు నరేందర్, బసంత్‌రెడ్డి, అరవింద్, రాకేశ్ తదితరులు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. భారత జాగృతి ప్రధానకార్యదర్శి నవీన్ ఆచారి లండన్ వెళ్లగా.. ఆయన ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. లండన్‌లో స్థిరపడిన తాము రూరల్ నియోజకవర్గంలో బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం కృషిచేస్తామని రాహుల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు బల్మూర్ సుమన్‌రావు, కిశోర్, ఫిల్మ్ చైర్మన్ అనిల్ కుర్మాచలం తదితరులు పాల్గొన్నారు.

## 'బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషిచేస్తాం'



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

సిరికొండ, నవంబర్ 7 : బీఆర్‌ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషిచేస్తామని బీఆర్‌ఎస్ మండల నాయకులు అన్నారు. మండలంలోని కొండూర్ గ్రామంలో ఎన్నికల సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నారవోయిన శ్రీనివాస్, ఎంపీపీ రాజేందర్, వైస్ ఎంపీపీ తోట రాజన్న అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. కొండూర్ గ్రామం నుంచి కారు గుర్తుకు అత్యధికంగా ఓట్లు వేయించేందుకు కృషిచేస్తామని తీర్మానించారు. సమావేశంలో నాయకులు తొర్లికొండ రాజు, భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, నరేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నర్సారెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేశ్, రాజు పాల్గొన్నారు.

## సోషల్ ఆడిట్ సమావేశం

మోపాల్ (ఖలీల్‌వాడి), నవంబర్ 7 : మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సోషల్ ఆడిట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో చందర్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా జరిగిన ప్రతి పనికి సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. 2021 నుంచి 2023 వరకు 21 గ్రామపంచాయతీలకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. సమావేశంలో విజిలెన్స్ అధికారి నారాయణ, ఎంపీడీవో లింగంనాయక్, ఏపీవో సునీత, సాగర్, సిబ్బంది, మేట్లు తదితరులు పాల్గొన్నారు.



సోషల్ ఆడిట్‌లో పాల్గొన్న డీఆర్డీవో, ఉపాధి హామీ సిబ్బంది

# బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు



ఎల్లారెడ్డిపల్లిలో పార్టీలో చేరుతున్న యువకులకు గులాబీ కండువాలు కప్పుతున్న ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్

ఇందల్వాయి, నవంబర్ 7 : మండలంలోని నల్లవెల్లిలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ మంగళవారం ప్రారంభించారు. నల్లవెల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

ఎల్లారెడ్డిపల్లిలో భారతమాత విగ్రహం వద్ద అన్సాన్‌పల్లి, గన్నారం, ఎల్లారెడ్డిపల్లి, తిర్మన్‌పల్లి, కేకే తండా, ఇందల్వాయికి చెందిన సుమారు 100 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి బాజిరెడ్డి జగన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దాసు, ఉపాధ్యక్షుడు శెట్టి బీరీశ్, ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, సర్పంచ్ నోముల విజయలక్ష్మారెడ్డి, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ మోహన్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పులి వసంత, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు పులి సాగర్ పాల్గొన్నారు.

**బాజిరెడ్డికి తాపీమేస్త్రీలు, గంగపుత్రుల సంఘం మద్దతు**

ధర్పల్లి, నవంబర్ 7 : మండలకేంద్రానికి చెందిన గంగపుత్ర సంఘం మహిళలు, తాపీమేస్త్రీ సంఘ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్దబాల్‌రాజ్, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, అబ్దుల్ మాజిద్, నజీర్, చెలిమెల రంజిత్ పాల్గొన్నారు. ధర్పల్లి మండలంలోని హొన్నాజీపేట్‌లో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని బాజిరెడ్డి జగన్ ప్రారంభించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన సుమారు 100 మంది బీఆర్‌ఎస్‌లో చేరగా.. బాజిరెడ్డి జగన్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, హొన్నాజీపేట్ ఎంపీటీసీ లక్ష్మి, ఉపసర్పంచ్ మహేశ్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నారాయణ, మద్దుల్ తండా సర్పంచ్ దేవేందర్, నాయకులు కిశోర్‌రెడ్డి, సబావత్ శ్రీనివాస్‌నాయక్, గంగాధర్, రాజేందర్ పాల్గొన్నారు.



హొన్నాజీపేట్‌లో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్

## బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

ధర్పల్లి, నవంబర్ 7 : మండల కేంద్రంలో ఎంపీపీ నల్ల సారికాహన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రూరల్‌లో బాజిరెడ్డి గోవర్ధన్ చేపట్టిన అభివృద్ధిని వివరించారు. కారు గుర్తుకే ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ కోరారు.

## అథ్లెటిక్ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సంగీత

డిచ్‌పల్లి, నవంబర్ 7 : జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో సయ్యద్ సర్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో మూడురోజులుగా కొనసాగుతున్న మహ్మద్ ఇలియాస్ బాబర్ మెమోరియల్ జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు మంగళవారం ముగిశాయి. తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల ధర్మారం(బీ) విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. సయ్యద్ కైసర్ విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిషన్, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ నీరజారెడ్డి, పీఈటీ జ్యోత్స్న, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులను అభినందించారు. ఎం.సుజాత ఇండివిజ్యువల్, ఓవరాల్ చాంపియన్లుగా అంకిత, రశ్మిత, లిఖిత, కీర్తన, ఇందు, మానస, ప్రణీత, బృంద ప్రతిభ నిలిచారు.

## కత్తితో భార్యపై దాడి

డిచ్‌పల్లి, నవంబర్ 7 : మండలంలోని బీబీపూర్ తండాకు చెందిన బానోత్ సరోజపై సోమవారం రాత్రి ఆమె భర్త బానోత్ రాజు కత్తితో దాడి చేసినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బదావత్ బగ్బీబాయి-గణపతి దంపతుల కుమార్తె సరోజను ఇందల్వాయి మండలం గండితండాకు చెందిన రాజుకు ఇచ్చి పెండ్లి చేశారు. భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో ఆరునెలలుగా సరోజ బీబీపూర్ తండాలోని పుట్టింట్లో ఉంటున్నది. ఆమె భర్త రాజు రాత్రి బీబీపూర్ తండాకు వచ్చి, కత్తితో ఆమెపై హత్యాయత్నం చేశాడు. ఆమెకు గాయాలు కాగా.. కుటుంబీకులు చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సరోజ పరిస్థితి బాగానే ఉందని, బగ్గిబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జాగృతి కన్వీనర్ల నియామకం



సిరికొండలోని వివిధ గ్రామాల జాగృతి కన్వీనర్లు

సిరికొండ/ ఇందల్వాయి, నవంబర్ 7 : భారత జాగృతి సంస్థాగత నియామకాల్లో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధానకార్యదర్శి నవీన్ ఆచారి, జిల్లా అధ్యక్షుడు అవంతిరావు సూచన మేరకు సిరికొండ మండలంలోని జాగృతి గ్రామ కన్వీనర్లను మంగళవారం ఎన్నుకున్నారు. పెద్దవాల్గోట్ కన్వీనర్‌గా అయాజ్, కో-కన్వీనర్‌గా సృవిత్, చిన్నవాల్గోట్ కన్వీనర్‌గా ప్రకాశ్, కో-కన్వీనర్‌గా జాన్సన్, నర్సింగ్‌పల్లి కన్వీనర్‌గా నగేశ్, తాటిపల్లి కన్వీనర్‌గా రమేశ్, కో-కన్వీనర్‌గా ప్రసాద్, కొండాపూర్ కన్వీనర్‌గా అక్షయ్, సిరికొండ కో-కన్వీనర్‌గా శేఖర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయిచరణ్, నాయకుడు గంగాధర్‌గౌడ్, విద్యార్థి విభాగం రూరల్ కన్వీనర్ రాము, రూరల్ యూత్ కో-కన్వీనర్ విక్కీ, విద్యార్థి విభాగం కో-కన్వీనర్ రాహుల్, సిరికొండ మండల కో-కన్వీనర్ మల్లెల దాసు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలోని వివిధ గ్రామాల జాగృతి కన్వీనర్లను ఎన్నుకున్నారు. మండల యువజన విభాగం కన్వీనర్‌గా ఇమ్రాన్, విద్యార్థి విభాగం కన్వీనర్‌గా అరవింద్, జీకే తండా కన్వీనర్‌గా మహిపాల్, కో-కన్వీనర్‌గా జయేందర్, సిర్నాపల్లి కన్వీనర్‌గా గంగాధర్, కేకే తండా కన్వీనర్‌గా ప్రవీణ్, కో-కన్వీనర్‌గా చింటు, మల్లాపూర్ కన్వీనర్‌గా గంగాధర్, రూప్లానాయక్ తండా కన్వీనర్‌గా గణేశ్ నాయక్‌ను నియమించారు.